# కారు స్పీడుకు...విపక్షాలు విలవిల



జవహర్‌నగర్‌లో మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీకి చెందిన కార్యకర్తలు

- మంత్రి మల్లారెడ్డి సమక్షంలో భారీగా చేరికలు
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- జోరుగా పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం
- ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందన

**జవహర్‌నగర్, నవంబర్ 13:** కారు స్పీడుకు విపక్షాలు విలవిలలాడుతున్నాయని, బీఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మల్లారెడ్డి అన్నారు. సోమవారం కార్పొరేషన్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు మల్లారెడ్డి, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, చామకూర మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో 50మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే రాబోతుందని, అభివృద్ధి చేసిన తెలంగాణ ప్రభుత్వాన్నే ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లపు రవి, శ్రీనివాస్‌రెడ్డి, రాజ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రెడ్డిశెట్టి మహేశ్, బండకింది ప్రసాద్, మేకల రాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్యారంటీలతో గారడి చేస్తున్న కాంగ్రెస్

**పీర్జాదిగూడ, నవంబర్13:** కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు 24 గంటల కరెంటు వద్దు మూడు గంటలు సరిపోతుందని మాట్లాడం సిగ్గుచేటని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మేడిపల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకురుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కరెంటు ఇవ్వకుండా, ఎరువులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చినంక రైతులకు 24 గంటల కరెంటు, ఎరువులు సమృద్ధిగా ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. కాంగ్రెస్ నాయకులు గ్యారెంటీలతో గారడి చేస్తున్నారని వారి మాటలు ప్రజలు నమ్మొద్దని సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధిను చూసీ ఆశీర్వదించాలని కోరారు.



పీర్జాదిగూడ11వ డివిజన్‌లో ఓటర్లకు మ్యానిఫెస్టో పత్రాలను అందజేసి ఓటును అభ్యర్థిస్తున్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ యుగేంధర్‌రెడ్డి నాయకులు



ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ ఆర్‌జీకే 10వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ బాల్‌రెడ్డి



కీసర: గోధుమకుంట గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న సర్పంచ్ మహేందర్‌రెడ్డి



ఇంటింటి ప్రచారంలో బోడుప్పల్ 28వ డివిజన్‌లో వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,కార్యకర్తలు



బోడుప్పల్‌లో మంత్రి చామకూర మల్లారెడ్డిని గెలిపించాలని ఇంటింటికీ ప్రచారం చేసిన ముస్లిం మైనార్టీలు,కోఆప్షన్ సభ్యులు నజియాబేగంఅలీ తదితరులు



బోడుప్పల్ 7వ డివిజన్‌లో వృద్ధున్ని ఓటును అభ్యర్థిస్తున్న మేయర్ సామల బుచ్చిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ లతరాంచంద్రారెడ్డి, పార్టీ కార్యకర్తలు.



మేడ్చల్ కలెక్టరేట్: నాగారం 8వ వార్డులో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేత కృష్ణారెడ్డి



ఘట్‌కేసర్ రూరల్ : అవుషాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్ : కొర్రెములలో టైలర్‌ను ఓట్లు అడుగుతున్న దుర్గరాజు గౌడ్



ఘట్‌కేసర్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్

## సీఎం కేసీఆర్‌పై నమ్మకంతో బీఆర్ఎస్‌లో చేరికలు

**మేడ్చల్ రూరల్, నవంబర్ 13:** అభివృద్ధి కేవలం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని నమ్మిన ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్‌లు పాండు, వెంకటేశ్, మాజీ వార్డు సభ్యుడు వెంకటేశ్‌గౌడ్, పద్మ, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నవీన్, సొసైటీ మాజీ డైరెక్టర్ రమేశ్, నాయకులు సుధాకర్, సత్తయ్యతో పాటు 100 మంది కాంగ్రెస్ నాయకులు, అదే విధంగా గౌడవెల్లి గ్రామానికి చెందిన 25 మంది యువకులు మహేందర్‌రెడ్డి సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శైలజా విజయనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు విజయనందరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, పార్టీ మండల ఇంచార్జ్ గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, శ్రీనివాస్ రాజు, జగన్‌రెడ్డి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం గ్రామంలో బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పుతున్న నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి

## బీఆర్ఎస్‌కు ఎరుకల సంఘం మద్దతు

శామీర్‌పేట మండలం ఎరుకుల సంఘం నాయకులు, సభ్యులు సోమవారం బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుదర్శన్, జడ్పీటీసీ అనితలాలయ్యల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఎరుకల సంఘం నాయకులు కే.రాములు, సాయికుమార్, లక్ష్మణ్, యాదగిరి, వెంకటేశ్, సాయిదేవ్, నాగేశ్, సంతోష్, మహిళలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న శామీర్‌పేట ఎరుకల సంఘం సభ్యులు.



శామీర్‌పేట: అలియాబాద్ గాంధీనగర్‌లో ప్రచారం చేస్తున్న సర్పంచ్ గుర్క కుమార్‌యాదవ్, ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, పార్టీ శ్రేణులు.



శామీర్‌పేట: బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, సర్పంచ్ జాము రవి, మురళిగౌడ్, నీరజ్‌గౌడ్, తదితరులు